తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
1 ఏప్రిల్ 2026
పేజీలు - 8



# మహబూబాబాద్ ఖాకీలో 'శబరీష్ స్ట్రైక్'

- అవినీతి అడ్డాలకు అగ్ని పరీక్ష!
- సిఐల బదిలీలు ట్రైలర్ మాత్రమే...
- అసలు టార్గెట్ కిందిస్థాయి సిబ్బందేనా?
- 'న్యాయం తప్పితే వేటు ఖాయం'
- ఎస్పీ స్ట్రాంగ్ వార్నింగ్‌తో వణుకుతున్న అక్రమార్కులు!




**మహబూబాబాద్ ప్రతినిధి మార్చి 31 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు ఖాకీ వర్గాల్లో సంచలనంగా మారాయి. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తనదైన కఠిన శైలిలో ముందుకు సాగుతున్న ఎస్పీ శబరీష్, ఇప్పుడు శాఖలో పేరుకుపోయిన అవినీతి మూలాలను పూర్తిగా నిర్మూలించేందుకు ఆపరేషన్ ప్రారంభించినట్లు స్పష్టమవుతోంది.

ఇటీవల మహబూబాబాద్,గూడూరు సి.ఐ లతో పాటు పలువురు సి.ఐలను బదిలీ చేస్తూ తీసుకున్న నిర్ణయం కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ఇప్పుడు మొదలవుతోందన్న చర్చ పోలీస్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. తదుపరి దృష్టి ఎస్.ఐలు, రైటర్లు, హెడ్ కానిస్టేబుళ్లపై కేంద్రీకృతమైందని సమాచారం. స్టేషన్లలో సంవత్సరాలుగా తిష్టవేసి, పైరవీకారులతో చేతులు కలిపి సామాన్యులను వేధిస్తున్న వారి జాబితా ఇప్పటికే ఎస్పీ కార్యాలయానికి చేరిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. వణుకుతున్న 'అవినీతి తిమింగలాలు' చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొందరు కిందిస్థాయి సిబ్బందికి ఇప్పుడు గడగడలాడే పరిస్థితి నెలకొంది. ఎస్పీ పేరు వినగానే గుండెల్లో దడ మొదలవుతోందని శాఖలో చర్చ జరుగుతోంది.

**తప్పు చేసే వాడికి శిక్ష తప్పదు : జిల్లా ఎస్పీ శబరీష్**

క్షేత్రస్థాయిలో నిఘా పెంచడంతో, ప్రతి చర్యపై గట్టి పర్యవేక్షణ కొనసాగుతోంది. 'బాధితుడి కన్నీరు తుడవని ఖాకీ ఎందుకు?' ప్రజలకు న్యాయం అందించడమే పోలీస్ ధర్మమని స్పష్టం చేసిన ఎస్పీ, పైరవీలకు తావు లేకుండా వ్యవస్థను పారదర్శకంగా మార్చే దిశగా కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. "బాధితుడి కన్నీరు తుడవని ఖాకీ డ్రెస్ ఎందుకు? న్యాయం వైపు అడుగులు వేయండి ప్రజల నమ్మకాన్ని కాపాడండి.' ఎస్పీ శబరీష్ తీసుకుంటున్న చర్యలతో మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో ఒక కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. సామాన్యుడికి భరోసా పెరుగుతుండగా, అవినీతికి పాల్పడే వారికి మాత్రం ఇది సింహస్వప్నంలా మారింది. ఇప్పటికే ప్రారంభమైన ఈ ప్రక్షాళనలో తదుపరి బదిలీల జాబితాలో ఎవరి పేర్లు ఉంటాయో అన్న టెన్షన్ కిందిస్థాయి సిబ్బందిని వెంటాడుతోంది. మొత్తం మీద, "శబరీష్ మార్క్" ప్రక్షాళన మహబూబాబాద్ ఖాకీ వ్యవస్థలో సంచలన మార్పులకు నాంది పలుకుతుందా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్థిక భరోసా
- ఉచిత బస్సు ప్రయాణం వెలకట్టలేనిది
- మహిళా సంఘాలే అసలైన శక్తికి నిదర్శనం
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు బ్యూరో, మార్చి31 (జనం సాక్షి):** ప్రతి మహిళ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మహిళల జీవితాల్లో వెలుగు నింపుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం - ఉత్సవాలు 2026" కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 29.03.2026 నాటికి 290 కోట్ల ప్రయాణాల ద్వారా సుమారు 10 వేల కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలు ఆదా అయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడాల న్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ములుగు జిల్లాలో ఇప్పటి వరకు 1.90 కోట్ల ప్రయాణాల ద్వారా మహిళలు 133.25 కోట్ల రూపాయలను ఆదా చేసుకు న్నారని స్పష్టం చేశారు. సామాన్య ప్రజల అవసరాలను మిగతా 8లో..

## మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి
# ప్రభుత్వం పెద్దపీట

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి , మార్చి 31, (జనంసాక్షి) :** రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి, ఆర్ టి సి మంచిర్యాల డిపో మేనేజర్, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధి అనితలతో కలిసి ఎ పి ఎం లు, డి పి ఎం లు, స్వయం సహాయక సంఘాల మహిళలతో మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ద్వారా రాష్ట్రంలోని మహిళలకు దాదాపు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి ఏ ప్రాంతానికైనా ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నగదు పొదుపు జరుగుతుంని, తద్వారా ఆ నగదును కుటుంబ పోషణ నిమిత్తం వినియోగించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరిట పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, 500 రూపాయలకే మిగతా 8లో..

## భార్య, ఇద్దరు కుమారులను హత్య చేసిన భర్త!

- ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లుగా చిత్రీకరణ...
- అక్రమ సంబంధం అడ్డుపెట్టుకొని ఘాతుకం
- బోడ మాణిక్యం తండాలో భర్త ఇంటికి నిప్పు పెట్టిన మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు...



**చెన్నారావుపేట, మార్చి 31 (జనం సాక్షి) :** అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నారని కట్టుకున్న భార్యతో పాటు ఇద్దరు కుమారులను భర్త హత్య చేసి ఆపై ఆత్మహత్యగా చిత్రీకరించిన సంఘటన హైదరాబాద్ లోని కూకట్ పల్లి కైతలాపూర్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని బోడ మాణిక్యం తండా గ్రామానికి చెందిన బోడ స్రవంతి- ప్రవీణ్ దంపతులకు ఇద్దరు కుమారులు కౌశిక్, కార్తీక్ లు ఉన్నారు. బోడ ప్రవీణ్ 16 చింతల తండా గ్రామానికి చెందిన బానోతు బద్రి- బిఖ్యా దంపతుల రెండో కుమార్తె స్రవంతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ప్రవీణ్ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కంపెనీలో కారు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. పెళ్లయినప్పటి నుండి వీరి దాంపత్య జీవితం 14 సంవత్సరాలు సజావుగా సాగినప్పటికి గత రెండు సంవత్సరాల క్రితం భర్త ప్రవీణ్ మరో అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని భార్యను చిత్రహింసలకు గురి చేసేవాడు. ఇదే క్రమంలో అక్రమ సంబంధం ఉన్న అమ్మాయిని రెండో వివాహం చేసుకొని భార్యతో తరచూ గొడవలు పడుతూ దూరంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో బోడ మాణిక్యం తండాకు చెందిన పెద్దమనుషులు పలుమార్లు భార్యాభర్తల మధ్య పంచాయతీ చేసినప్పటికి భర్తలో ఎలాంటి మార్పు రాలేదు. గత రెండు రోజుల క్రితం నర్సంపేట ప్రాంతంలో పంచాయతీ చేసి ఇకముందు ఎలాంటి సంఘటనలు జరిగిన పూర్తి బాధ్యత నాదేనని ఒప్పుకొని భర్త ప్రవీణ్ అతని తండ్రి శంకర్ లు ఇద్దరు బాండ్ పేపర్ రాసి భార్య స్రవంతి, ఇద్దరు కుమారులు కౌశిక్, కార్తీక్ లను తీసుకెళ్లడం జరిగింది. తండ్రి కొడుకులు ఇద్దరూ ఇదంతా పథకం ప్రకారమే చేసి భార్యను తీసుకెళ్లినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి భార్య, ఇద్దరు కుమారులు చనిపోవడమే నిదర్శనంగా కనిపిస్తుంది. సోమవారం భార్య పిల్లలతో హైదరాబాద్ కు వెళ్లాక రాత్రివేళ భార్యను చిత్రహింసలకు గురిచేసి మంగళవారం బిర్యానీలో విషం కలిపి ఇద్దరు కుమారులతో పాటు భార్యను చంపినట్లు తెలుస్తోంది. వారిని చంపేసి వారే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు మిగతా 8లో..

# బంక్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

## ఎస్సై టివిఆర్ సూరి



**మంగపేట మార్చి 31(జనంసాక్షి)**మండలంలోని పెట్రోల్ బంకు నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని ఎస్సై టివిఆర్ సూరి అన్నారు. మంగళవారం ఆయన పోలీస్ స్టేషన్ కార్యాలయంలో పెట్రోల్ బంకు నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పెట్రోలు బంకు లలో పరిసరాలు పూర్తిగా కనిపించేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే మైనర్లకు బంకులలో పెట్రోల్ ఫీలింగ్ చేయకూడదని పెట్రోల్ కేవలం వాహనాలలో మాత్రమే ఫీలింగ్ చేయాలని అలాకాకుండా బాటిల్స్, డ్రమ్ములు, ట్యాంకర్లలో నింపకూడదని సూచించారు. ముఖ్యంగా పెట్రోల్ బంకుల ముందు లారీలు ఇతరత్రా వాహనాలు పార్కింగ్ చేయకుండా బంకు నిర్వాహకులు చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే పెట్రోల్ బంక్ నిర్వాహకులు వినియోగదారులకు తాగునీటి సౌకర్యం, మూత్రశాలు, మరుగుదొడ్లు, వాహనాలకు గాలి పెట్టు సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్సై శ్రీకాంత్, బంక్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# బడ్జెట్ సమావేశంలో వైస్ ఛైర్మన్‌కు అవమానం అంటూ వాకౌట్



**జనగామ ప్రతినిధి,మార్చి 32(జనంసాక్షి):** జనగామ మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం వివాదాస్పదంగా మారింది. 16వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఉడుగుల కిష్టయ్య ఆధ్వర్యంలో కౌన్సిలర్లు సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్‌కు స్టేజిపై సీటు ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వైస్ ఛైర్మన్‌కు అవమానమని ఆరోపిస్తూ, నిరసనగా కౌన్సిలర్లు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు

# పేద అమ్మాయి పెళ్లికి సహాయం



**వరంగల్ ఈస్ట్, మార్చి 31 (జనం సాక్షి)** వరంగల్ నగరానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిక్కులపల్లి సతీష్ సోదరి వద్దిరాజు సంధ్యా శ్రీధర్ కుమార్తె సాత్విక పెళ్లికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, కొండా వీరాభిమాని అయిన కోడం శివకృష్ణ మంగళవారం 50 కేజీల బియ్యం మరియు నిత్యవసర సరుకులు, సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మాయి ఎంతో సంతోషించి కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో కత్తెరశాల శ్రీధర్ , కే ఎస్ కే టీం సభ్యులైన కొమ్మరాజు, సందీప్ బొమ్మగాని, శ్రీనివాస్ తొగరు, చందు, దయాసింగ్, బాలచైతన్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

## నివాళులర్పించిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి



**చెన్నారావుపేట, మార్చి 31( జనం సాక్షి):** మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ వరంగల్ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన కంకల చంద్రమౌళి అనారోగ్యంతో మరణించాడు. అయన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరి కొమురయ్య స్థానిక నాయకులతో కలిసి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మండల రవి, వార్డ్ మెంబర్ కన్నం వెంకన్న. మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంచ ప్రభాకర్, మేడి సంతోష్, కంచ అశోక్, మడూరి బుచ్చి రాములు, పాల్గొన్నారు.

# మంచినీటి పైపు లైన్ నల్లాలకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ డి రమ్య



**నూగుర్ వెంకటాపురం మార్చి 31(జనం సాక్షి ):-**వెంకటాపురం మండల కేంద్రం లోని వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ లోని ఐదవ వార్డు పరిధిలో బద్ది శ్రీను ఇంటి వద్ద నుండి టేకుల దామోదర్ ఇంటి వరకు ఎడ్ల శివకుమార్ ఇంటి దగ్గర నుండి అంగాల రమేష్ ఇంటి వరకు పైప్ లైన్ నిర్మాణం చేపట్టి మంచినీటి నల్లాలు ఏర్పాటు చేయుటకు ఈరోజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్ డి రమ్య ఈసందర్భంగాసర్పంచ్ డి రమ్య మాట్లాడుతూ...వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినని అన్నారు.వి ఆర్ కే పురం గ్రామపంచాయతీ పరిధిలో మంచినీటి నల్లాలు లేని వీధి ఉండకూడదనే దృఢ సంకల్పంతో యుద్ధ ప్రాతిపదికనఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.ఎడో వార్డు ఆరో వార్డు పరిధిలో కూడా నల్లాలు కావాలని మా పాలకవర్గ సభ్యులు మా దృష్టికితీసుకురావడం జరిగిందని తెలిపారు . వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని మంచినీటి సౌకర్యం లేని ప్రతి వీధిలో నల్లాలు ఏర్పాటు చేసి త్రాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విబిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్, ఉప సర్పంచ్ పూనేం రాజేశ్వరి, వార్డు సభ్యులు సభకరమాదేవి ,గార మంగ వేణి, సభక జ్యోతి, గ్రామస్తులు అట్టం సాయిబాబు, గారాపు వెంకటేశ్వర్లు, ఎరాల మల్లయ్య, బద్ది శ్రీను, గార బాబు, బద్ది రవి, గార నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులు సంభవిస్తే ప్రాణాలను ప్రాముఖ్యత ఇవ్వాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపసముద్రంలో ఎన్ డీఆర్ఎఫ్ మాక్ ఎక్సర్సైజ్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**ప్రకృతి విపత్తులు సంభవిస్తే ప్రజల ప్రాణాలకు ప్రాముఖ్యత ఇచ్చి కాపాడాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రం శివారులో గల గణపసముద్రంలో మంగళవారం ఎన్ డీఆర్ఎఫ్ మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు ఎప్పుడు వచ్చినా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఇటువంటి మాక్ ఎక్సర్సైజ్‌ల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, రక్షణ చర్యలు ఎలా చేపట్టాలి అనే విషయాలపై అధికారులకు, స్థానిక ప్రజలకు అవగాహన పెరిగేందుకు చెరువులో ప్రత్యక్షంగా మాక్ ఎక్సర్సైజ్ చేసి చూపించడం ఆదర్శనీయమని తెలిపారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్ డీఆర్ఎఫ్) బృందం ప్రదర్శించిన ఇలాంటి రక్షణ చర్యలు అభినందనీయమని, ప్రమాద సమయంలో సమయోచితంగా స్పందించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. గ్రామస్థులు కూడా అప్రమత్తంగా ఉండి, విపత్తుల సమయంలో అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విపత్తుల నివారణ, రక్షణ చర్యలలో ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ డీఆర్ఎఫ్ అధికారులు, ఎమ్మార్వో సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ భాస్కర్, స్థానిక సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# వైద్యులపై దాడి అమానుషం-- కూచాడి

## శ్రీహరి రావు పరామర్శ



**నిర్మల్ బ్యూరో, మార్చి31(,జనంసాక్షి)** నిర్మల్ పట్టణంలోని ఎస్వీఆర్ ఆసుపత్రి అధినేత డాక్టర్ సంతోష్ రాజ్‌పై జరిగిన దాడి ఘటనకు సంబంధించి పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు తీవ్రంగా స్పందించారు. మంగళవారం బాధితుడిని పరామర్శించిన ఆయన, ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.వైద్యులపై దాడులు చేయడం అమానుషమని, ఇటువంటి ఘటనలు సమాజానికి తగవని ఆయన అన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. పోలీసులు త్వరితగతిన నిందితులను అరెస్ట్ చేయడం అభినందనీయమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీహరిరావు తో పాటు నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి, నిర్మల్ ఆత్మ కమిటీ చైర్మన్ కొండ్రు రాంరెడ్డి, జిల్లా అధికారి ప్రతినిధి కొట్టే శేఖర్, పుప్పాల రాజేశ్వర్, అమెద కిషన్ , దేవరకోట చైర్మన్ అమెడ శ్రీనివాస్, డైరెక్టర్ లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# వ్యవసాయ అధికారులు పెర్టీ లైజర్ షాఫ్ డీర్లతో సమావేశం



**నూగుర్ వెంకటాపురం మార్చి 31(జనం సాక్షి ):-** వెంకటాపురం మండల కేంద్రం లో పాత్రపురం రైతు వేదిక యందు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ ఆదేశాల మేరకు పెర్టీలైజర్ షాప్ డీలర్ల తో వ్యవసాయ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల తహసీల్దార్ వేణుగోపాల్ హాజరై మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్ సంబందించిన ఎరువుల నిల్వలు, క్రయ విక్రయాల రిజిస్టర్లలో పక్కగా నమోదు చేయాలని చూచించారు. ఎరువుల క్రయ విక్రయ కేంద్రాల వద్ద టాస్క్ పోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు జరుగుతాయని అన్నారు. పెర్టీలైజర్ షాఫ్ డీలర్లు దీనికి సహకరించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి ఎన్. నవీన్ మాట్లాడుతూ.. ఎరువుల డీలర్లు తప్పనిసరిగా ఎరువుల వివరాలు స్టాక్ రిజిస్టర్లు నమోదు చేయాలని తెలిపారు. ఎవరైనా డీలర్ కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డీలర్లు అంత సహకరించి మండలంలో రైతులకు సకాలంలో ఎరువులు అందేలా కృషి చేయాలనీ చూచించారు. ఈ సమావేశంలో వెంకటాపురం పెర్టీ లైజర్ షాఫ్ డీలర్లు, వ్యవసాయ అధికారులు, పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**ఆత్మకూరు, మార్చి 31 (జనం సాక్షి):** మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ గార్డెన్ లో ద ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 33 మంది లబ్ధిదారులకు 33 లక్షల 3828 విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులు, అలాగే 66 మంది లబ్ధిదారులకు 24 లక్షలా 43 వేల రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఇప్పటివరకు పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా 2797 మందికి 28 కోట్ల 24 వేల 452 రూ విలువగల కళ్యాణ లక్ష్మి, 2684 మందికి 9 కోట్ల 6 లక్షల 7వేల 500 రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద- సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరీ- రాజు, తిరుమలగిరి సర్పంచ్ బూర దేవేంద్ర- రాజేందర్, చౌళ్లపెల్లి మాజీ సర్పంచ్ కంచ రవికుమార్, పరికరాల వాసు, పెంచికల్ పేట గ్రామ అధ్యక్షులు ఎగిటే లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అ ఇంట్లో అందరి పేరు ముందు డాక్టర్ బిరుదు

**అంగోత్ తారాసింగ్ కు డాక్టరేట్ ను ప్రకటించిన ఓయూ**

**ఆ ఇంట్లో అందరు ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగులే**

**యువతకు ఆదర్శంగా నిలుస్తున్న గిరిజన కుటుంబం**



**చెన్నారావుపేట, మార్చి 31 ( జనం సాక్షి):** మండలంలోని బోజేర్వు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జగ్గుతండాకు చెందిన అంగోత్ తారాసింగ్ కు ఎలక్ట్రిక్ విద్యుత్ విభాగంలో సోలార్ ద్వారా రేడియల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో యాక్టివ్, రియాక్టివ్ పవర్స్ నియంత్రణ అనే అంశం పై చేసిన పరిశోధనకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. కుటుంబ నేపథ్యం :ఇదే జగ్గు తండాకు చెందిన అంగోత్ మల్కమ్మ-చీమనాయక్ దంపతులకు నలుగురు కుమారులు. అందులో రెండో సంతానంగా పుట్టిన తారాసింగ్ చిన్న తనం నుండి చదువులో చురుకుగా ఉండేవాడు. పాపయ్యపేట గ్రామంలో ప్రాథమిక విద్యాభ్యాసాన్ని పూర్తి చేశాడు. గిరిజన గురుకుల పాఠశాల అశోక్ నగర్ లో 10 వతరగతి పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల హిందూపురంలో ఇంటర్మీడియట్ అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ శాఖలో బ్యాచిలర్, మాస్టర్ డిగ్రీలు పూర్తి చేసి ప్రస్తుతం పాలిటెక్నిక్ కళాశాల కొత్తగూడెంలో ఎలక్ట్రిక్ విభాగం అధిపతిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఒక పక్క ఉద్యోగం చేస్తూనే చదువు మీద మక్కువతో పీహెచ్ డిలో సీటు సాధించాలనే తపనతో నిరంతరం కష్టపడి ఎట్టకేలకు పీహెచ్ డి పట్టాను పొందడం విశేషం. మారుమూల గిరిజన ప్రాంతంలో పుట్టి చదువు వాసన తెలియని జాతిలో ఉన్నత స్థాయికి ఎదిగిన వీరి కుటుంబం పలువురు యువతకు ఆదర్శంగా నిలుస్తుంది. నలుగురు అన్నదమ్ములు విద్యా బోధన రంగంలో ఉండడం యాదృచ్ఛికం. పెద్ద అన్న అంగోతు భద్రయ్య స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా, తమ్ముడు డాక్టర్ అంగోతు మోహన్ వైద్య కళాశాల ప్రొఫెసర్ గా, మరో తమ్ముడు డాక్టర్ అంగోత్ విజేందర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. వీరి కుమారులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ ఉన్నత స్థాయిలో స్థిరపడడం మరో విశేషం. తమ్ముడు అంగోత్ విజేందర్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ పొందడం ఎల క్ట్రిక్ ఇంజనీరింగ్ లో తారా సింగ్ డాక్టరేట్ గా ఒకే ఇంట్లో ఇద్దరు డాక్టరేట్ లు సాధించడంతో వారి కుటుంబం బంధువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన సంఘం తండావాసులు, గ్రామస్తులు ఇత ర పెద్దలు డాక్టరేట్ పట్టా పొందిన తారాసింగ్ ను అభినందించారు.

# రాములమ్మకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యమ కారులు



## టియూఎఫ్ ఫోరం జిల్లా నాయకులు

**మల్హర్,మార్చి 31(జనంసాక్షి)**కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులకు మానిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుపై శాసనమండలిలో ప్రస్తావించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ రాములమ్మ, విజయశాంతికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భూపాలపల్లి జిల్లా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లో ఏర్పాటు చేసిన సమావే శంలో మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ఉద్యమకారుల హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి ఆర్థికంగా, శారీరకంగా నష్ట పోయి అనేక ఇబ్బందులు పడుతున్న తెలంగాణ ఉద్యమకారుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు ఎమ్మెల్సీ విజయశాంతికి ఉద్యమకారుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, ఉద్యమ కారులు చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష,జునగరి పద్మ,మద్దుల విజయ, ఆకుల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరిన తాడిచర్ల మైన్




**మల్హర్,మార్చి 31(జనంసాక్షి)**బొగ్గు ఉత్పత్తి లో లక్ష్యాన్ని చేరిన తాడిచర్ల -1 ఓపెన్ కాస్ట్ మైన్. 2005-26 సంవత్సరానికి గాను తాడిచర్ల ఓసిపి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరినట్లు వైస్ ప్రెసిడెంట్లు ప్రభాకర్ రెడ్డి, కేవస్ఎన్ మూర్తిలు తెలిపారు. 25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని, 100 శాతం ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని విజయవంతంగా సాధించి, ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పినట్లు తెలిపారు. ఏఎమ్ఆర్ కంపెనీ ఆధ్వర్యంలో బొగ్గు వెలికితీత పనులు చేపడుతున్న ఈ మైన్ లో 2025-26 సంవత్సరానికి గాను 2.5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన సందర్భంగా ఎమ్మార్ కంపెనీ ఎండి మహేష్ రెడ్డి కార్మికులను, అధికారులను, ఉద్యోగులను అభినందించినట్లు వారు తెలిపారు. ఇదే సమన్వయంతో ముందుకు సాగాలని కోరినట్లు వారు తెలిపారు. అలాగే ప్రమాదాల రహిత మైన్ గా బెస్ట్ సేఫ్టీ ప్రాక్టీస్ అవార్డుతో పాటు మైన్ ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించినట్లు వారు తెలిపారు.

# క్రైస్తవ మతంలో చేరిన ఎస్సీలకు వ్యతిరేకంగా తీర్పురావడం రాజ్యాంగ విరుద్ధం




**నల్లబెల్లి, మార్చ్ 31 (జనంసాక్షి):** క్రైస్తవ మతంలో చేరిన ఎస్సీలకు వ్యతిరేకంగా తీర్పురావడం రాజ్యాంగ విరుద్ధమని దళిత హక్కుల పోరాట సమితి మండల కన్వీనర్ పరికి కోర్నెల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోర్నెల్ మాట్లాడారు. హిందుమతంలో దళితులను అంటరాని వారిగా పరిగణించి కుల వివక్షతతో అణచివేసినందునే దేశంలో ఎస్సీ కులాలు క్రైస్తవ మతాన్ని ఆశ్రయిస్తున్నాయని పేర్కొన్నారు. హిందువులంతా సమానమైతే కుల వ్యవస్థను ఎందుకు రద్దు చేయలేక పోతున్నారో చెప్పాలన్నారు. తరతరాలుగా అగ్రవర్ణాల వారే అన్ని వ్యవస్థల్లో ఉంటూ ఎస్సీల పట్ల వివక్షత చూపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎస్సీలంతా ఒక్కటై మన హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి అనిల్, గూడెపు భాస్కర్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కడియాల క్రాంతి కుమార్, మామిండ్ల చిన్న ఐలయ్య, పెద్ద ఐలయ్య పాల్గొన్నారు.

# మత్తు వ్యసనాల నుండి విముక్తి కల్పించడమే లక్ష్యం

## డవ్ డి-అడిక్షన్ కేంద్రంను పరిశీలించిన ఎస్పి



**ఆదిలాబాద్ ప్రతినిది; (జనంసాక్షి);**జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడం తో పాటు, వాటికి బానిసైన వ్యక్తులను సాధారణ జీవితంలోకి తీసుకురావడం లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక రిమ్స్ ప్రాంగణంలో గల డవ్ డి-అడిక్షన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న చికిత్సా విధానాలు, సౌకర్యాలను పరిశీలించారు. గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడిన వ్యక్తులకు వైద్య సలహాలు, కౌన్సెలింగ్ ద్వారా చికిత్స అందిస్తూ వారిని ఆరోగ్యవంతమైన జీవన విధానంలోకి తీసుకురావడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కుటుంబాలు, యువత తీవ్రంగా ప్రభావితమవుతున్నందున ప్రతి ఒక్కరూ వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులను దూరం చేయడానికి కుటుంబ సభ్యులు, సమాజం సహకారం అవసరమని, అలాంటి వారిని డి-అడిక్షన్ కేంద్రాలకు తీసుకువచ్చి చికిత్స చేయించాలన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు కె నాగరాజు, కె స్వామి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు ఎంతో ప్రయోజనం మహాలక్ష్మి పథకం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



**హనుమకొండ ప్రతినిధి మార్చి 31 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రం లోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం డిసెంబర్ 9, 2023 నుండి విజయవంతంగా కొనసాగుతోంది. ఈ పథకం ద్వారా మహిళలు విస్తృతంగా ప్రయాణాలు చేసి ఇప్పటివరకు సుమారు 290 కోట్ల ప్రయాణాలు చేసి దాదాపు ?10,000 కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించి పదివేల కోట్ల రూపాయల మేర ఆదా చేరుకోవడం పై హనుమకొండ బస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచితంగా ప్రయాణించేందుకు తోడ్పడుతుందని అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియో గించుకొని ఆర్థికంగా లాభపడుతున్నారని తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని, అన్ని వర్గాల మహిళలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా నిత్యం బస్సుల్లో ప్రయాణించే పలువురు మహిళా ప్రయాణికులను ఆర్టీసీ అధికారులు శాలువాలు, బహుమతులతో సత్కరించారు వారిలో మల్లికుదుర్ల నుండి హనుమకొండకు ఉన్నత విద్య కోసం ప్రయాణించే విద్యార్థిని బి కావ్య, స్వీపర్‌గా పనిచేస్తూప్రయాణించే పి భాగ్య, వ్యవసాయ పనుల నిమిత్తం ప్రయాణించే ఎస్ హైమావతి, స్వయం సహాయక సంఘ సభ్యురాలు రంజాన, ఖమ్మం నుండి వైద్య సేవల కోసం నిత్యం ప్రయాణించే జి రుక్మిణి ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ రీజనల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్, డిప్యూటీ ఆర్ఎం (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్, వరంగల్ వన్ డిపో మేనేజర్ పుప్పాల అర్పిత గారు, సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నారిశక్తి పోలీస్ అక్కలకు స్కోచ్ అవార్డు సంబరాలు



**నిర్మల్ బ్యూరో, మార్చి31(,జనంసాక్షి)** నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజయ వంతంగా కొనసాగుతున్న పోలీస్ అక్క కార్యక్రమానికి జాతీయ స్థాయి స్కోచ్ అవార్డు లభిం చిన సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, పోలీస్ అక్కలను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమం ద్వారా బాలికలకు భద్రత, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, సైబర్ సెక్యూరిటీ, పోక్సో చట్టంపై అవగాహన కల్పించడంతో పాటు గ్రామాల్లో పెట్రోలింగ్, అత్యవసర సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 7,000 మంది మహిళలు, విద్యార్థినులు లాభపడ్డారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహిళా పోలీస్ సిబ్బంది కృషి వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని, భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా సేవలు అందించి ప్రతి బాలికకు భద్రత, నమ్మకం కల్పించడమే లక్ష్యమని తెలిపారు.

# ముస్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**




**మహబూబాబాద్ బ్యూరో, మార్చి 31(జనం సాక్షి):**పట్టణాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం మహబూబాబాద్పట్టణంలోని మునిసిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన మహబూబాబాద్ మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మునిసిపల్ చట్టం–2019 పై ప్రతి ఒక్క వార్డు కౌన్సిలర్లు, అధికారులు అవగాహన ఉండాలని, ప్రభుత్వమార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల అభివృద్ధికి బడ్జెట్ ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించి అమలుచేయాలని సూచించారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యనిర్వహణ,త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో మొదటిసారిగా పాల్గొన్న కౌన్సిల్ సభ్యులను అభినందించారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంను మున్సిపాలిటీలలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేయడంతో పాటు ప్రజా ప్రతినిధులు కూడావార్డుల్లో పర్యటిస్తూ చెత్త తొలగింపు, డ్రైనేజీలను శుభ్రపరచడం, రోడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మునిసిపాలిటీ 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.92 కోట్ల 68 లక్షల 69 వేల ఆదాయం, రూ.92 కోట్ల 66 లక్షల 70 వేల వ్యయంతో బడ్జెట్ ను ఆమోదించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, చైర్పర్సన్ జ్యోతి రమేష్, వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి త్రాగుటకు అలవాటుపడిన మైనర్ బాలుడిని డీ-అడిక్షన్ సెంటర్ కు తరలించిన చెన్నూర్ పోలీసులు




**చెన్నూర్ మార్చి 30 (జనం సాక్షి )**మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణానికి చెందిన 17 సంవత్సరాల మైనర్ బాలుడు గంజాయి త్రాగుటకు అలవా టుపడటంతో అతనిని ఈరోజు డీ-అడిక్షన్ సెంటర్ కు తరలించడం జరిగినది. ఈ మైనర్ బాలుడు గత కొం తకాలంగా తన స్నేహితులతో కలసి గంజాయి త్రాగు టకు అలవాటుపడినాడు, ఇతను మహారాష్ట్ర నుండి గంజాయి కొనుగోలు చేసి సేవిస్తుండటంతో గతంలో ఇతనిపై కేసు నమోదు చేయబడి అరెస్ట్ కాబడినాడు. అయినను అతను తన ప్రవర్తన మార్చుకోకుండా తరచు గంజాయి సేవిస్తున్నాడు అని పోలీసులకు సమాచారం రావడంతో అతనిని పట్టుకొని మెడికల్ ఆఫీసర్ సమక్షంలో గంజాయి పరీక్ష చేసే కిట్టు సహాయంతో వైద్య పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ రిపోర్ట్ రావడంతో అతనిపై సెక్షన్ 27 (ఏ) ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదుచేసి ఆ మైనర్ బాలుడిని గౌరవ చెన్నూర్ న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి కోర్టు ఆదేశాల ప్రకారం ఈరోజు ఆ మైనర్ బాలుడి ప్రవర్తనలో మార్పు రావడం కొరకు వైద్య చికిత్స నిమిత్తం డీ-అడిక్షన్ సెంటర్, మంచిర్యాల నందు అడ్మిట్ చేయడం జరిగినది. ఇకపై ఎవరైనా గంజాయి త్రాగుటకు అలవాటు పడిన యువకులు తమ ప్రవర్తన మార్చుకోని యెడల వారిపై కూడా కేసు నమోదు చేసి డీ-అడిక్షన్ సెంటర్ కు తరలించడం జరుగుతుంది. పిల్లల తల్లిదండ్రులు కూడా చెడు వ్యాసనాలకు అలవాటుపడిన తమ పిల్లల నడవడిక పట్ల తగు జాగ్రత్త వహించి ప్రవర్తనలో మార్పు రావడం కొరకు పోలీస్ వారికి సహకరించాలి, అదేవిధంగా గంజాయి కి అలవాటు పడిన యువకుల గూర్చి సమాచారం తెలిసిన యెడల పోలీస్ లకు తెలియజే యగలరు.

# అటవీ సర్వే మెన్సురేషన్‌లో జిల్లాకు గోల్డ్ మెడల్



**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి);** హైదారాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ దూలపల్లి అకా డమి లో ఫారెస్ట్ సర్వే ఇంజినీరింగ్,మెన్సురేషన్ కార్యక్రమంలో భాగంగా మూడు నెలల నుంచి ట్రైనింగ్ తీసుకుం టున్న ఎనిమిదవ బ్యాచ్ కు చెందిన సిబ్బందిలో బాసర జోన్ నుంచి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన జోస్నా దేవి సెక్షన్ ఆఫీసర్ కు తెలంగాణ రాష్ట్ర పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ చేతుల మీదుగా బంగారు గోల్డ్ మెడల్ అందజేసి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఫారెస్ట్ సర్వేలో గోల్డ్ మెడల్ అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని జోస్న దేవి తెలిపారు.

## నేల రాలిన ఆశలు..

# అకాల గాలివాన - రైతన్న బేజారు



**బెల్లంపల్లి, మార్చ్ 31, (జనంసాక్షి)** బెల్లంపల్లి నియోజకవర్గంలో సోమవా రం రాత్రి కురిసిన గాలివానకు నియో జకవర్గం మొత్తం అతలాకుతలం అయింది. పెద్ద పెట్టున గాలి దుమారం రావడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఓవైపు గాలి దుమారం, వర్షం దీనికి తోడు కరెంటు లేకపోవడంతో దోమలతో సహవాసం చేయాల్సి వచ్చింది. గాలికి పెద్ద పెద్ద చెట్లు నేలకొరిగాయి. మామిడి కాయలు నేలరాలడంతో మామిడి రైతు తీవ్రంగా నష్టపోయారు. వాతావరణ పరిస్థితుల వల్ల పూత దశలో మబ్బులు రావడంతో మామిడి పూత మాడి పోయి అసలే దిగుబడి రాలేని పరిస్థితులు. బంగినపల్లి రకం అయితే మొత్తానికే లేదు. మిగితా రకాలు కూడా ఆశించిన స్థాయిలో దిగుబడి లేని పరిస్థితుల్లో సోమవారం రాత్రి కురిసిన గాలివానకు మిగిలిన ఆకొంత కూడా నేల రాలడంతో మామిడి రైతు ఆశలు ఆవిరయ్యాయి. మామిడి పంటకు పూత రాకముందు నుంచి మొదలు, ఆగిన పిందెలను నిలుపు కోవడానికి లక్షల్లో పెట్టుబడులు పెట్టి మామిడి పంట సాగు చేస్తే ప్రకృతి విధ్వంసం కారణ ంగా పంట మొత్తం నష్టపోవాల్సి వచ్చిందని, ప్రభుత్వం స్పందించి నష్టపోయిన మామిడి పంట నష్టం సర్వే చేసి, పరిహారం అందించి ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు.

# జిల్లా ఉపాధ్యక్షుడిగా

## పి.జే.సాబు కుమారు ఎంపిక



**ఖానాపూర్ రూరల్ 31 మార్చి (జనం సాక్షి):** ఇటీవల జరిగిన జిల్లా ప్రైవేట్ స్కూల్ పాఠశాలల అసోసియేషన్ ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఖానాపూర్ పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ పి.జె. సాబు కుమార్ ఎన్నికైనట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మరియు జిల్లా కార్యదర్శి పదాల ప్రభాకర్ తెలిపారు.జిల్లా కార్యవర్గం లో ఎన్నికైన సాబు కుమార్ ను ఖానాపూర్ మండల ట్రస్మా అధ్యక్షా –కార్యదర్శి మరియు ట్రస్మా సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



**చెన్నూర్ మార్చి 31 (జనం సాక్షి )**మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కొమ్మేర గ్రామంలో మంగళవారం రోజున విద్యుత్ షాక్ కు గురై మహిళా మృతిచెందిన సంఘటన చోటు చేసు కుంది. తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి.కొమ్మేర గ్రామానికి చెందిన మేడగాని జ్యోతి (47) తన ఇంటి ముందు బట్టలు ఆరవేస్తూ ఉండగా విద్యుత్ తీగ షార్ట్ సర్క్యూట్లో విద్యుత్ షాక్ తగిలి మేడగోని జ్యోతి మహిళా అక్కడిక్కడే మృతి చెందింది . మృతురాలు భర్త గతంలోనే మృతి చెందగా ఉపాధి హామీ కూలీ పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తు కన్నీరు మున్నూరై శోకసముద్రంలో కొమ్మర గ్రామస్తులు

# 11 కెవి విద్యుత్ లైన్ పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

- విద్యుత్ అధికారులు వెంటనే 11 కె.వి లైనుపై విచారణ చేపట్టాలి
- బిజెపి భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవికిరణ్

**శాయంపేట, మార్చి 31 (జనం సాక్షి)**శాయంపేట మండలం లోని మాందారపేట జాతీయ రహదారి పక్కన 11 కెవి విద్యుత్ లైన్ పేరుతో ప్రజాధనం దుర్వినియోగం జరుగుతుందని మాందారి పేట గ్రామానికి చెందిన బిజెపి భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవికిరణ్ అన్నారు. తాటికొండ రవికిరణ్ మాట్లాడుతూ.. గత 50 సంవత్సరాలుగా అసైండ్ భూమి లో గల విద్యుత్ 11 కె.వి లైన్ లో కొంత బాగాన్ని ఇటీవల విద్యుత్ శాఖ మార్చడానికి నిర్ణయం తీసుకున్నారు, ఎందుకు మార్చుతున్నారు అని అడిగితే దానికి వారు చెప్పే సమాధానం తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టే ఇండ్లకు ఇబ్బంది ఉన్నదగ్గర విద్యుత్ లైన్స్ ను ప్రభుత్వ ధనం తో మార్చాలి అని జీవో ఇచ్చారు కాబట్టి మార్చుతున్నాము అని చెతున్నారని అన్నారు. విద్యుత్ శాఖ వారు చెప్పేది నిజమే అయితే అక్కడ ఆ విధంగా ఇందిరమ్మ ఇండ్ల కు ఇబ్బంది ఉన్న గృహాలు 2మాత్రమే ఉన్నవి వాటికీ కేవలం ఒకటి లేదా రెండు విద్యుత్ పోల్స్ మార్చితే సరిపోయేది అని తెలిపారు. విధ్యుత్ శాఖ ప్రజా ధనం తో సుమారు 20పోల్స్ మార్చవలసిన అవసరం ఏం ఉంది? అంతే కాకుండా అక్కడ ఉన్న స్థానిక ప్రజలు ఈ లైన్ మార్చడం వలన తమకు ఇబ్బంది కలుగుతుంది అని నిరసన తెలియజేసినందున ,సంబంధిత విధ్యుత్ శాఖ శాయం పేట పోలీస్ స్టేషన్ లో స్థానిక ప్రజల పై కేసు లు పెట్టి వారిని పోలీస్ స్టేషన్ పిలిపించి ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా వారి గృహలకు పలుమార్లు రోజుల తరబడి విధ్యుత్ నిలిపివేసి, కేవలం వీధి దీపాలకు మాత్రమే విద్యుత్ ను ఇచ్చి వేదించడం జరుగుతుంది. కొంత మంది చోట మోట లీడర్లు వ్యక్తుల వద్ద డబ్బులు వసులు చేసి విధ్యుత్ శాఖ వారి యొక్క జేబులు నింపారు అని స్థానిక ప్రజలు మాట్లాడుకుంటున్నారు అని ఆరోపించారు. 11ఖఎ లైన్ క్రాసింగ్స్ లేకుండా ఉండాలి అని తెలిసిన 90 డిగ్రీ ల కోణం లో 4క్రాసింగ్స్ ఏర్పాటు చేయడం వలన ప్రమాదాలు జరుగుతాయి అని తెలిసిన కూడా విద్యుత్ శాఖ వారు ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ పోలీస్ కేసులు పెడుతూ, విద్యుత్ ను నిలిపివేస్తూ 11 కె.వి లైన్ మార్చుతున్నారు అన్నారు. 20పోల్స్, కాసారాలు మరియు పోల్స్ మధ్యలో ఏర్పాటు చేసే అల్యూమినియం కేబుల్స్ ఇతర వస్తువులు అన్ని కలిపి 25నుండి 30లక్షల ప్రజా ధనం దుర్వినియోగం చేస్తున్నారు అని ఆరోపించారు. విద్యుత్ శాఖ పై అధికారులు ఈ 11 కె.వి లైన్ పై తక్షణమే విచారణ జరిపి లైన్ పనులను ఆపేసి అవసరం ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వరకే లైన్ ను మార్చి బాద్యులను శిక్షించి ప్రజా ధనం ను కాపాడాలి అని కోరారు.



# మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, మార్చి 31 (జనం సాక్షి):**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్ర సామాజిక, ఆర్థిక ముఖచిత్రంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించిందనీ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున పరకాల బస్టాండ్ ప్రాంగణం లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం ద్వారా 10వేల కోట్లు ఆదా అయిన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం (ఉచిత బస్సు ప్రయాణం) ను 09 డిసెంబర్ 2023 న ప్రారంభించామని, 29 మార్చ్ 2026 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 290.27 కోట్ల మహిళలు ప్రయాణించారని రూ 10012.15 కోట్ల ఆదా చేసుకున్నారని తెలిపారు. అలాగే పరకాల బస్ డిపో నుండి 2.10 కోట్ల మహిళలు ప్రయాణం చేశారని 84 కోట్ల.61 లక్షలు ఆదా చేసుకున్నారని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్టీసీ బస్సులకు యజమానులుగా మారారని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి కుటుంబ ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ప్రతి కుటుంబానికి కొంత ఆర్థికపరమైన వెలుసులుబాటు కలుగుతుందని అన్నారు. పరకాల డిపోకు 2023 డిసెంబర్ నాటికి 41 నూతన బస్సులు మంజూరైనాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదర్శంగా పక్క రాష్ట్రాలు కూడా ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నారని తెలిపారు. త్వరలోనే పరకాల డిపోకు ఎలక్ట్రికల్ బస్సులు రాబోతున్నాయని, చార్జింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ఆర్టీసీ ప్రయాణికులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో : పార్టీలకు అతీతంగా సంక్షేమం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, మార్చి 31 (జనం సాక్షి):**ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్, పరకాల, నడికూడ మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 65 మంది లబ్ధిదారులకు 65 లక్షల 7540 వేల రూ విలువగల కళ్యాణ లక్ష్మి ,87 మంది లబ్ధిదారులకు 34 లక్షల 21వేయి రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసామన్నారు.అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా 5660 మందికి 40కోట్ల 39 లక్షల 38వేల 452 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశామన్నారు.పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు దనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల ఇందిరా మహిళా డైరీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,మహాలక్ష్మి ,గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించాలి

## బాధితులకు సత్వర న్యాయం అందించాలి

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించాలని, బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ చెప్పారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో నెలవారీ క్రైం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్–గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ, మిస్సింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని సూచించారు. అత్యాచార, పోక్సో కేసులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసి నిందితులను కోర్టు ముందు హాజరు పరచాలని ఆదేశించారు.పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, సమయానుకూలంగా స్పందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. పరుశురాములు



**గూడూరు,మార్చి31(జనంసాక్షి):**ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమాని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. పరుశురాములు అన్నారు.గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎండి ఇమామ్ కు పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిజీఓ జిల్లా అధ్యక్షులు,గూడూరు డి టిఓ రఫీ హాజరైనారు.ఈ సందర్భంగా పరశు రాములు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ సహజమేనని,ఇమామ్ కు పెన్షన్,ఆర్థికంగా వచ్చేటివాన్ని వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర టి ఐ జీ ఎల్ ఏ కార్యదర్శి నయీం పాషా, రాష్ట్ర టీజీవో ఉపాధ్యక్షులు డిపి గణేష్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ వీరస్వామి,ఎక్స్ కో ఆప్ట్ సభ్యులు పాషా, మరియు జిజేఎల్ఏ నాయకులు కుమార్,అధ్యాపకులు కుమార్,రాజు,కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం, బంధుమిత్రులు పాల్గొని ఇమామ్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# విధిగా పౌష్టికాహారాన్ని అందించాలి

## లింగగిరి గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్



**చెన్నారావుపేట, మార్చి 31 ( జనం సాక్షి):** అంగన్వాడీ కేంద్రంలో విధిగా పౌష్టికాహారాన్ని అందించాలని లింగగిరి గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని లింగగిరి గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. గర్భిణీలు చిన్నారులకు అందించాల్సిన గుడ్లు, పాలు ఇతర పోషక ఆహార పదార్థాలను విధిగా అందించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని అంగన్వాడీ టీచర్, ఆయాను కోరారు.

# మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## వెంకటాపురం ముద్దులగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు



**(జనం సాక్షి ). 31.03.26.గోవిందరావుపేట** పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.కె తాజుద్దీన్. ముద్దమందు మండల ప్రజానీకానికి మరింత మెరుగైన సేవలు అందించాలని కోరుకుంటున్నట్లు ముద్దుల గూడెం కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులు. కోరుకుంటున్నారు. సోమవారం పసర పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రజలకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఎస్ ఐ తాజుద్దీన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ క్రితం రోజు పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా పూర్తయిందని సుమారు 500 మందికి నేత్ర పరీక్షలు అద్దాలు ఇవ్వడం జరిగిందని, మత్తు పదార్థాల నియంత్రణలో, రహదారీ ప్రమాదాల నియంత్రణలో పోలీసులు చేపడుతున్న చర్యలు సఫలీకృతం అవుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఎస్ ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ మీ అందరి సహకారంతో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తున్నానని అన్నారు. ముందు ముందు మీ సలహాలు సూచనలతో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తానని అన్నారు. రహదారి ప్రమాదాల నియంత్రణలో, మత్తు పదార్థాల ను అరికట్టడంలో స్థానికులు ప్రజలు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుసు కుమార్ ఇర్పా విజయ బర్ల కిరణ్ రసపుత్ గిరి బర్ల సమ్మిరెడ్డి సునీల్ రమేష్ మొగిలి శ్రీను రాజు చందు చందు సుధీర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి నియామకం



**భీమదేవరపల్లి:మార్చి 31 (జనం సాక్షి)**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జేఎస్ఆర్)ను మరోసారి నియమించారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా జేఎస్ఆర్ మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. జేఎస్ఆర్ నియామకంపై స్థానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రాంత అభివృద్ధి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువైన ఆయనకు ఈ పదవి దక్కడం ఆనందదాయకమని తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆహ్వానం



**రెబ్బెన, మార్చి 31(జనంసాక్షి):**రెబ్బెన మండలంలోని జెండాగూడ గ్రామం,మదవాయిగూడ గ్రామపంచాయతీలో జరగనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి హాజరు కావాల్సిందిగా కుమురంభీం జిల్లా ఆర్టీఏ మెంబర్ లావుడ్య రమేష్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం దేవాజీ,కాంగ్రెస్ యువ నాయకులు దుర్గం రాజేష్ ను కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఆదివారం ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించ తలపెట్టిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి,విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కమిటీ సభ్యులు రెబ్బెనలో కలసి కార్యక్రమ వివరాలను వివరించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రామ్టెంకి ఆనంద్, సభ్యులు కైలాష్, జగజంపుల శంకర్, రామ్టెంకి అఖిల్,కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు దుర్గం మహేష్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు తీరని నష్టం

**తాండూర్,మర్చి 31(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో సోమవారం రాత్రి కురిసిన గాలివాన మామిడి రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చింది. వందల ఎకరాల్లో సాగు చేసిన తోటల్లో కాయలు విపరీతంగా నేలరాలాయి. పంట చేతికొచ్చే తరుణంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఆరుగాలం శ్రమించిన రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టాన్ని అంచనా వేసి, తమను ఆదుకోవాలని బాధిత రైతాంగం కోరుతోంది

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అవగాహన కార్యక్రమం




**ములుగు,మార్చి31(జనం సాక్షి):**-ములుగు పట్టణంలోని మహర్షి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అవగాహన కార్యక్రమంను తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లో భాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కల్పించి, పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి వి. అరుణాదేవి, ఎఈసి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం మరియు ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి బాధ్యతాయుత చర్యలను ప్రోత్సహించడం. కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చి రెడ్డి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యావరణ నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, డిస్పోజబుల్ కప్పులు,స్ట్రాలు, ప్యాకేజింగ్ వస్తువులు వంటి వాటిని ఒకసారి ఉపయోగించి పారవేయడం వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలు కరిగిపోవడానికి చాలా సంవత్సరాలు పడుతాయని,ఇది జీవవ్యవస్థలు, జంతుజాలం మరియు జల వనరులకు పెద్ద ముప్పు అని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఎన్. సంజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన ఎంతో అవసరమని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి,దాని స్థానంలో గుడ్డ సంచులు, పునర్వినియోగ సీసాలు, బయోడిగ్రేడబుల్ వస్తువులను ఉపయోగించాలని సూచించారు. అలాగే రోజువారీ జీవితంలో రెడ్యూస్, రియూస్, రీసైకిల్ సిద్ధాంతాలను పాటించాలని పిలుపునిచ్చారు. అకాడమిక్ కోఆర్డినేటర్ టి. సుధాకర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్య నివారణలో సమిష్టి బాధ్యత అవసరమని చెప్పారు. వ్యక్తులు, విద్యాసంస్థలు మరియు సమాజం కలిసి పనిచేస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ పరిసరాల్లో కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఇతర వక్తలు కూడా విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని ప్రోత్సహించారు. పర్యావరణ హిత అలవాట్లను అలవర్చుకోవాలని, పరిశుభ్రమైన మరియు హరిత వాతావరణం కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం నిర్వహణలో భాగస్వామ్యమైన కాలుష్య నియంత్రణ మండలి మరియు అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రభావాలపై అవగాహన పెరిగి, పర్యావరణ హిత చర్యలపై ఆసక్తి పెరిగింది. విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, శుభ్రమైన మరియు హరిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమం చివరగా,ప్లాస్టిక్ రహిత మరియు పర్యావరణ అనుకూల సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని సందేశంతో ముగిసింది.

# ఘనంగా మహాలక్ష్మి పథకం విజయోత్సవ సభ నిర్వహణ




**అసిఫాబాద్, మార్చ్31(జనంసాక్షి)** తెలంగాణ ప్రభుత్వం 2023 డిసెంబర్ 9న ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం,ద్వారా రాష్ట్రంలోని మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన పి.వి.జి, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం అమలులో భాగంగా 2026 మార్చి 30 నాటికి రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్ల విలువైన ఉచిత ప్రయాణ సేవలు, 290 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లలో,విజయోత్సవ సభలు. నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆసిఫాబాద్ బస్ స్టేషన్‌లో సోమవారం విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాజశేఖర్ , అసిస్టెంట్ మేనేజర్ దేవపాల పాల్గొని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. ఉచిత ప్రయాణ సౌకర్యం ద్వారామహిళలు ఉద్యోగ, విద్య, వైద్యం, కుటుంబ అవసరాల నిమిత్తం సులభంగా ప్రయాణించగలుగుతున్నారని తెలిపారు. అలాగే టీచర్ శైలజ స్కూల్ అసిస్టెంట్ మాట్లాడుతూ, ౧+ూ=ుజ అందిస్తున్న సేవలు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. మహిళల ఆర్థిక భారం తగ్గించడంలో మహాలక్ష్మి పథకం కీలక పాత్ర పోషిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా ప్రయాణికులను ఘనంగా సన్మానించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మహిళా ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉద్యోగవిరమణ పొందిన అధికారికి సన్మానం



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియా జీఎం కార్యాలయంలోని అకౌంట్స్ విభాగంలో విధులు నిర్వహిస్తు మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన శ్రీనివాస్ ని జీఎం మునిగంటి శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించి సీపీఆర్ ఎంఎస్ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఉద్యోగులకే కాదు వారి కుటుంబ సభ్యులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సంస్థ సింగరేణి అని, సింగరేణిలో ఉద్యోగం చేయటమే ఒక అదృష్టమని,ఏం చేసినా సింగరేణి తల్లి ఋణం తీర్చలేనిది అన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న తౌటం శ్రీనివాస్ ని కొత్త తరం ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సింగరేణి ప్రభావం కోల్పోకుండా మరో వంద,రెండు వందల సంవత్సారాలు కొనసాగేలా ప్రతీ ఉద్యోగి తమ తమ విధులు నిబద్దతతో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం సత్యనారాయణ,ఏజీఎం ఫైనాన్స్ సుమలత,ఏఎస్ఓ విజయ్ కుమార్,డీజీఎం లు రాజన్న,అనిల్ కుమార్,ఏఐటీయూసీ జీఎం చర్చల కమిటీ ప్రతినిధి బద్రి బుచ్చయ,ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి,సీనియర్ పీఓ సురేందర్,ఫిట్ కార్యదర్శి సందీప్,జీఎం కార్యాలయ విభాగాధిపతులు, అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ మున్సిపల్ బడ్జెట్ సమావేశం

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 31(జనంసాక్షి ):**ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఆర్థిక సంవత్సరం 2026-27 మొదటి బడ్జెట్ సమావేశం మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. మున్సిపల్ కమిషనర్ డి. గజానంద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ డేవిడ్, మునిసిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ఎండి. అహ్మద్, గౌరవనీయులైన కౌన్సిలర్లు బడ్జెట్ అంశాలపై చర్చించారు.



# డిగ్రీ కళాశాలలో ఘనంగా సాంప్రదాయక దినోత్సవం



**ఏటూరు నాగారం మార్చి 31 (జనం సాక్షి).** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాంప్రదాయ దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొని భారతీయ సంస్కృతి , సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించారు.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి. రేణుక, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి మన గొప్ప వారసత్వమని, దాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆధునిక కాలంలో కూడా సంప్రదాయాలను మరువకుండా, విద్యార్థులు వాటిపట్ల గౌరవం కలిగి ఉండాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, భారతీయ విలువలను గుర్తు చేస్తాయని తెలిపారు.కల్చరల్ కన్వీనర్ కె. రమేష్, మాట్లాడుతూ, సాంప్రదాయ దినోత్సవం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. సంప్రదాయ దుస్తులతో విద్యార్థులు పాల్గొనడం ఆనందకరమని, ఇది మన సంస్కృతిపట్ల ఉన్న గౌరవాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ ఆనర్స్ కోర్సు



**బెల్లంపల్లి, మార్చ్ 31, (జనంసాక్షి)**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రానున్న 2026-27 విద్యా సంవత్సరం నుంచి బిఏ ఆనర్స్ అనే అద్భుతమైన డిగ్రీ కోర్సు అందుబాటులోకి రానుందని ప్రిన్సిపాల్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఉన్నత విద్యా వ్యవస్థలో వినూత్నమైన మార్పులు తీసుకువస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులకు జీవనోపాధి పెంచే విధంగా కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకువస్తోందని వివరించారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థల్లో కొత్త కొత్త కోర్సులు ప్రవేశపెడుతోందన్నారు. ఈ మేరకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బిఏ ఆనర్స్ అనే ప్రతిష్టాత్మక కోర్సును కేటాయించి ందన్నారు. ఢిల్లీ యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీలలో మాత్రమే అందుబాటులో ఉన్న బిఏ ఆనర్స్ అనే కోర్సు ఇప్పుడు బెల్లంపల్లి పట్టణంలో అందుబాటులోకి వస్తుందన్నారు..బిఏ ఆనర్స్ కోర్సులో చేరడానికి ఇంటర్మీడియట్ తత్సమాన కోర్సులతోపాటు పాలిటెక్నిక్ డిప్లమా చేసిన వారు కూడా అర్హులే అన్నారు. ఇంటర్మీడియట్లో హెచ్ఈసి, సిఇసి, బైపిసి, ఎంపీసీ, కోర్సులతోపాటు ఒకేషనల్ చదివిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అన్ని కోర్సుల విద్యార్థులు చదవగలిగే సబ్జెక్టును ఈ డిగ్రీలో ఎంచుకోవచ్చన్నారు. బిఏ ఆనర్స్ అనే కోర్సు సగం తెలంగాణకు చెందిన మల్టీ జోన్-1లో ఏ ఒక్క డిగ్రీ కళాశాలలో కూడా లేదన్నారు. కానీ ఇప్పుడు ఆ అరుదైన ఘనత బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల దక్కించుకుందన్నారు. రానున్న 2026-27 విద్యా సంవత్సరం నుంచి కళాశాలలో బిఏ ఆనర్స్ అనే కోర్సు దోస్త్ అడ్మిషన్ల ద్వారా ప్రారంభం కానుందన్నారు. ఒకే సబ్జెక్టును స్పెషలైజేషన్ గా తీసుకొని మూడేళ్ల పాటు చదవడం ద్వారా ఆ సబ్జెక్టులో అత్యున్నతమైనటువంటి పట్టు సాధించే అవకాశం ఈ కోర్సు ద్వారా ఉంటుంది. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2018కి ముందు ఆ తర్వాత అని చెప్పాలి. 2018కి ముందు కేవలం ఆర్ట్స్, కామర్స్ కోర్సులలో వందకు అటు ఇటుగా మాత్రమే స్ట్రెంత్ ఉండేది. కానీ 2019 నుంచి సైన్స్ కోర్సులు కూడా ప్రారంభమయ్యాయి. ఫిజికల్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్ హార్టికల్చర్ ఫిషరీస్ బాటని జువాలజీ కెమిస్ట్రీ కంప్యూటర్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. బీఏ, బీకాం, బీఎస్సీ అన్ని కోర్సులలో క్రమంగా స్ట్రెంత్ పెరుగుతూ వస్తూ ఒక దశలో 840కి పైగా అయ్యింది. బీకాం టాక్సేషన్, బీకాం బి ఎఫ్ ఎస్ ఐ , బీకాం ఈ కామర్స్ ఆపరేషన్స్ , బీకాం కంప్యూటర్స్ వంటి కొత్త కోర్సులు వచ్చాయి. ఇప్పుడు బిఏ ఆనర్స్ రాకతో కళాశాల అభివృద్ధి మరింత ఉన్నత స్థితికి చేరనుంది. బిఏ ఆనర్స్ కోర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందని ప్రిన్సిపల్ తెలిపారు. ఆదాయ ధ్రువీకరణ పత్ర సమర్పణతో దరఖాస్తు చేసుకుంటే ఫీజు ఉండదని ఉచితంగా చదువుకోవచ్చు అని సూచించారు. యుపిఎస్సి, టిఎస్పిఎస్సి వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఇటువంటి కోర్సులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ల కోసం దోస్త్ నోటిఫికేషన్ రాగానే ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివరాలకు 9959269975 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు

# ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి



**భీమదేవరపల్లి:మార్చి31(జనం సాక్షి**గట్ల నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్గా సేవలందించిన అవధానుల భాగ్యలక్ష్మి మంగళవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు బోధనేతర సిబ్బంది కలిసి భాగ్యలక్ష్మిని పూలదండలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మాట్లాడిన ప్రధానోపాధ్యాయులు డోరి రమేష్,ఏవో రాంకిషన్ రాజు తదితరులు భాగ్యలక్ష్మి 29 సంవత్సరాలపాటు అంకితభావంతో ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించి విద్యార్థుల అభ్యాసం క్రమశిక్షణకు విశేషంగా సేవలందించారని కొనియాడారు.విద్యార్థులు కూడా భాగ్యలక్ష్మి తమపై చూపిన శ్రద్ధ, బోధన పట్ల ఆమె నిబద్ధతను స్మరించుకున్నారు. పాఠశాల సమయం ముగిసిన అనంతరం విద్యార్థులు బ్యాండ్ మేళంతో ఘనంగా వీడ్కోలు తెలియజేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. శ్రీనివాస్,ఏ.శ్రీనివాస్ రెడ్డి,బి.అశోక్ కుమార్,ఏ.స్రవంతి, షహన, ఎం. విజయ్ కుమార్,బి.ఉమా,పి. లక్ష్మణ్,ఎం.నవీన్ కుమార్,స్వర్ణ కుమారి, స్వర్ణలత,బి.కవిత, వి. నాగరాజు,నోముల శ్రీనివాస్,ఉప్పుల సంపత్ కుమార్, మౌనిక, కె. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.అలాగే కావేరి పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి,రాధిక, లలిత,అనిత,రూప, సంధ్యారాణి, రాంబాబు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి సేవలను స్మరించుకుంటూ అందరూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# రంగయ్య చెరువు రీడిజైన్ పేరుతో రైతులను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి

**నల్లబెల్లి, మార్చ్ 31 (జనంసాక్షి):** రంగయ్య చెరువు రీడిజైన్ పేరుతో రైతులను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రంగయ్య చెరువు నీళ్ల కోసం బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ధర్నా చేయడం సిగ్గుచేటన్నారు. రంగయ్య చెరువు రిజర్వాయర్ ను కడితే మాధవ రెడ్డికి పేరు వస్తుందనే దురుద్దేశంతో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే రీడిజైన్ పేరుతో రైతులకు సాగునీరు అందకుండా మోసం చేసిందని ఆరోపించారు. పంట కాలువలను అసంపూర్తిగా వదిలేసి రోడ్డుపై ధర్నాలు చేస్తున్న దద్దమ్మలని విమర్శించారు. కాలువల వద్దకు వెళ్లి ఫోటోలకు ఫోజులిచ్చుడే తప్ప రైతులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. నర్సంపేట ఎమ్మెల్యేగా మాధవరెడ్డి గెలవగానే రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో రంగయ్య చెరువు కాలువల కూటికను రెండు దఫాలుగా తీపించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాడని తెలిపారు. అధికారం పోగానే రైతుల వద్దకు పోయి కపట ప్రేమ చూపుతున్నాడని, అందుకు రైతులే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వైనాల అశోక్, ఎర్రబెల్లి రఘుపతిరావు, మాలోత్ చరణ్ సింగ్, జిల్లా మునిందర్, జెట్టి రామ్మూర్తి, భూక్య బావూ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిల్ పంపిణీ



**పెద్దవంగర మర్చి 31(జనం సాక్షి )**అవకాశాన్ని అందరు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ముద్దసాని పారిజాతం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో,ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు .రోటరీ క్లబ్ మెంబర్ కన్నా శ్రీనివాస్ సహకారంతో ,సర్పంచ్ ముదసాని పారిజాత సురేష్, చేతుల మీదుగా సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. ఈ అవకాశాన్ని అందరు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ. 6000 విలువచేసే 8 సైకిల్లు 8 మంది విద్యార్థులకు ఇవ్వడం జరిగింది మిగతా విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రెండవ విడుదల మంజూరు చేయాలని రోటరీ క్లబ్ మెంబర్ కన్నా శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనపురం వినోద్ కుమార్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు సీఐగా బాధ్యతలు స్వీకరించిన వర్స వినయ్ కుమార్



**గూడూరు,మార్చి31(జనంసాక్షి):** గూడూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వర్స వినయ్ కుమార్ తన బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. ఈసందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సీఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ గూడూరు పరిధిలోని శాంతి భద్రతలను కపాడటంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అదేవిదంగా ప్రజలతో స్నేహ పూర్వక పోలిసింగ్ ను కొనసాగిస్తూ, చట్టం అమలులో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.అనంతరం మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ ను మర్యాద పూర్వకంగా కలసి, పుష్ప గుచ్చం అందజేసి,శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలలో దాదాపు 5 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రహరీ గోడ, వంటశాల, త్రాగునీరు, అదనపు గదులు ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేయబడిన ఏకరూప దుస్తులను సకాలంలో విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా 16 బస్సులు వస్తున్నాయని, ఆర్ టి సి సంస్థకు లీజ్ కి ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, రాష్ట్రంలో ప్రథమంగా నిర్మాణం పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ భవన్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు అని, శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. మహిళను కుటుంబ పెద్దగా నిర్ధారించి అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన లత ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా తాను ఇప్పటివరకు 20 వేల రూపాయల వరకు లబ్ధి పొందానని తెలిపారు. శుభకార్యాలకు, షాపింగ్ కు, దేవాలయాలకు, పిల్లల ఆసుపత్రులకు, బంధువుల కార్యక్రమాలకు వెళ్లేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళ సంఘాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతతో పాటు వివిధ వ్యాపార రంగాలలో అందిస్తున్న ప్రోత్సాహంతో వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని, తద్వారా మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం పథకాలను రూపొందిస్తుందని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా కూలీ పనులు చేసుకునే వారు, మధ్యతరగతి మహిళలు మరియు ఉద్యోగినులు ఎంతో లబ్ధి పొందుతున్నారని కలెక్టర్ అన్నారు. "గతంలో దూర ప్రాంతాల్లో ఉన్న బిడ్డలను చూడాలంటే ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించేవాళ్లమని, ఇప్పుడు రూపాయి ఖర్చు లేకుండా సాఫీగా ప్రయాణం చేస్తున్నామని" ఒక లబ్ధి పొందిన మహిళ తనతో సంతోషాన్ని పంచుకుందని గుర్తు చేశారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తూ త్వరలోనే సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళా సంఘాల్లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం గర్వకారణమని, దీనివల్ల వేల కోట్ల రూపాయల ఆదా చేసుకోగలిగారని హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మహిళల సంక్షేమమే ధ్యేయంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో "ఇందిరా మహిళా శక్తి" పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిఆర్డిఓ శ్రీనివాస్, ఆర్టీసీ డిఎం రవిచందర్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భార్య, ఇద్దరు కుమారులను హత్య చేసిన భర్త!

చిత్రీకరించినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు.

**భర్త ప్రవీణ్ ఇంటికి నిప్పు పెట్టిన కుటుంబ సభ్యులు, బంధువులు...**

బోడ మాణిక్యం తండా గ్రామంలో భర్త బోడ ప్రవీణ్ ఇంటికి 16 చింతల తండా గ్రామానికి చెందిన మృతురాలు స్రవంతి కుటుంబ సభ్యులు, బంధువులు నిప్పు పెట్టారు. తమ కూతురు స్రవంతిని, ఇద్దరు కుమారులు కౌశిక్, కార్తీక్ లను భర్త ప్రవీణ్ చిత్రహింసలకు గురిచేసి హత్య చేసి చంపి ఆత్మహత్య చేసుకొని చనిపోయారని చిత్రీకరించాడని అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బోడ ప్రవీణ్, అతని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను పోలీసులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శ

**పాలకుర్తి. మార్చి 31 (జనంసాక్షి) :** పాలకుర్తి మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన గాయాల సోమశేఖర్. మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బక్క పుల్లయ్య తండ్రి బక్క కొల్లపూరి. బొమ్మెర గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సురుగు సోమయ్య. ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించి. ఓదార్చారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ. మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి. ఎర్రబెల్లి రాఘవరావు.



వీరమనేని యాకాంతరావు. చిలువేరు కృష్ణమూర్తి. జలగం కుమార్. గడ్డం యాకసోమయ్య. గాదపాక భాస్కర్. బెల్లి దేవేందర్. లౌడియ భాస్కర్. పులి గణేష్. మారం శ్రీనివాస్. కమ్మగాని నాగయ్య. పన్నీరు వెంకన్న. తదితరులు ఉన్నారు.

## జ్యోతిరావు పూలే పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**కాటారం, మార్చి 31 ( జనం సాక్షి):** కాటారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలను తహసిల్దార్ నాగరాజు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మంగళవారం పాఠశాలకు సంబంధించిన వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ ను పరిశీలించారు. వంటగదిలో కూరగాయలు, పప్పు దినుసులు, బియ్యం నూనె నాణ్యతగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ప్రిన్సిపాల్ , సిబ్బందికి సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు అందరు సహకరించాలి

- **బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్**



**బెల్లంపల్లి, మార్చ్ 31 (జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదాల నివారణకు అందరు సహకరించాలని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవనంలో పోలీసుల ఆద్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్లనే వేలమంది ప్రాణాలు రోడ్డు ప్రమాదాల్లో కోల్పోతున్నారన్నారు. ప్రతిరోజు, ప్రతి గంటకు వందల మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని వాపోయారు. కంటి చూపు లోపం కూడా రోడ్డు ప్రమాదాల్లో ఒకటిగా గుర్తించి ఆటోడ్రైవర్లకు నేత్ర వైద్యం కోసం కంటి పరీక్షలు చేపిస్తున్నామని తెలిపారు. ఆటో డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలను నడిపితే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ప్రజల్ని క్షేమంగా గమ్యం చేర్చే బాధ్యతను వారెప్పుడూ విస్మరించకూడదని గుర్తు చేశారు. పోలీసులుగా శాంతి భద్రతలతో పాటు ప్రజల వ్యక్తిగత జాగ్రత్తలు, రోడ్డు ప్రమాదాల నివారణ కూడా తమ విధుల్లో భాగం చేసుకున్నామన్నారు. ఈ విషయంలో ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఆప్తమాలజిస్టులు అంజయ్య బృందం కంటి పరీక్షలు నిర్వహించింది. తగిన వైద్యం చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు, బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్, లైన్స్ క్లబ్ ప్రతినిధులు అరుణ సుందరి, వినోద్, నర్సింగం పాల్గొన్నారు.

## పశువులను గాలికుంటు వ్యాధి నుండి సంరక్షించుకోవాలి

- **సోమనపల్లి గ్రామ సర్పంచి రమ ఉమా దేవేందర్**

**టేకుమట్ల మార్చి 31 (జనంసాక్షి) :** గ్రామంలోని రైతులు అందరు పశువులను గాలికుంటు వ్యాధుల నుండి సంరక్షించుకోవాలని సోమనపల్లి గ్రామ సర్పంచి రామ ఉమా దేవేందర్ అన్నారు టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామంలో టేకుమట్ల మండల పశు ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రమ ఉమా దేవేందర్ పాల్గొని గ్రామ ప్రజలందరూ తప్పకుండా మూడు నెలల దాటిన పశు వులన్నిటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని కోరారు ఈ గాలికుంటు నివారణ టీకాలు వేయించుకున్నట్లయితే రాబోయే వర్షాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా నివారించుకోవచ్చునని తెలిపారు కార్యక్రమంలో వెంకట్రావుపల్లి ప్రాథమిక పశువైద్య కేంద్రం పశువైద్య సహాయ శాస్త్ర చికిత్సకులు మోటం వివేక్ కుమార్ టేకుమట్ల మండల పశు ఆరోగ్య ఉప కేంద్రం పశు సంపద సహాయకులు దాసరి శంకర్,లి గోపాలమిత్రలు కుమార్, రాజేందర్, పశు మిత్ర వనిత పాడి రైతులు చిక్కుల్ల చుక్కయ్య చిక్కుల్ల సదయ్య బుచ్చయ్య రాజేందర్ రాయమల్లు చిన్న రాజయ్య రఘునయ్య పశుపోషకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సంక్షేమం పారదర్శకంగా కృషి చేస్తాం

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి..**

**వరంగల్ ప్రతినిధి, మార్చి 31(జనంసాక్షి):** కార్మికుల సంక్షేమ సేవల్లో పారదర్శకతను మరింత బలోపేతం చేస్తామని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పనితీరుకు సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందిన ఫిర్యాదులపై సమీక్షించేందుకు, కార్మిక శాఖ అధికారులు, గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్మికుల నమోదు (రిజిస్ట్రేషన్), క్లెయిమ్ దరఖాస్తుల సమర్పణ, పరిశీలన, ఆమోద ప్రక్రియలు పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రక్రియలో మధ్యవర్తులు జోక్యం పెరుగుతుండటంతో నిజమైన లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనివల్ల వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. క్లెయిమ్‌ల ప్రాసెసింగ్‌లో ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పారదర్శక విధానాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, కార్మిక శాఖ అధికారులు మరియు గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులతో కూడిన ప్రత్యేక



కమిటీని ఏర్పాటు చేసి, క్లెయిమ్‌ల పరిశీలన మరియు ఆమోద ప్రక్రియను పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికులు ఎటువంటి జోక్యం లేకుండా నేరుగా సంక్షేమ సేవలను పొందేలా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని, ప్రతి దశలో పారదర్శకత, జవాబుదారీతనం, విశ్వసనీయత ఉండేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

## ఎంపేడులో పౌర హక్కుల దినోత్సవం

**టేకుమట్ల మార్చి 31 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ఎంపేడు గ్రామంలో సర్పంచ్ ఇసంపల్లి హారిక ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం సివిల్ రైట్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలు విశేషాలు ఆర్ఐ సంతోష్ గ్రామంలోని ప్రజలందరికీ, ముఖ్యంగా బలహీన వర్గాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సాయి చరణ్ ఉపసర్పంచ్ నేరెళ్ల తిరుపతి గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇసంపల్లి పోశాలు మాజీ సర్పంచ్ కోలిపాక రాజయ్య మాజీ సర్పంచ్ నరసయ్య మరియు రికార్డ్ అసిస్టెంట్ పృథ్వీ రాజు జిపిఓ పరమేశ్వర్ హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య దుగ్యాల రమేష్ కొత్తపల్లి రాములు గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు ఎస్సీ ఎస్టీ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు ..

# బాసర అమ్మవారి క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

- రాబోయే గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు
- ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు



బాసర, మార్చ్ 31 (జనం సాక్షి) నిర్మల్ జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రమైన బాసర చదువుల తల్లి శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి క్షేత్రాన్ని ఆధ్యాత్మిక ఆహ్లాదక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు.ఏప్రిల్ 6న బాసర ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రానున్నందున,ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన అమ్మవారి క్షేత్రాన్ని సమీక్షించారు.ఈ సందర్భంగా ముందుగా పలు నిర్మాణాలు చేపట్టబోయే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పలు నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపనలు చేసే ప్రాంతాలను పరిశీలించి పనుల ప్రారంభోత్సవాల ఏర్పాటుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆలయంలో ముఖ్యమంత్రి నిర్వహించు పూజలకు సంబంధించి వివరాలను చర్చించారు. తదనంతరం దేవాలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ మరమ్మత్తు,నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో పుష్కరాల నిర్వహణకు సంబంధించి వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు స్వయంగా సమీక్షిస్తానని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని తెలియజేశారు.. ఆయా శాఖలకు సంబంధించి అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై సంబంధిత ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మట్కా గేమ్ నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్ట్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చ్ 31 (జనంసాక్షి) :** కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం సమయంలో ఎన్‌టీఆర్ చౌక్ వద్ద ఆన్‌లైన్ మట్కా గేమ్ నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని కాగజ్ నగర్ టౌన్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనను సాయంత్రం హెడ్ కానిస్టేబుల్ ఎం. సత్యనారాయణ , కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ వారు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. రెబ్బన మండలం వంకులం గ్రామానికి చెందిన చౌదరి మహేష్ అమాయక ప్రజల నుంచి డబ్బులు సేకరించి, ఆన్‌లైన్ మట్కా గేమ్ ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో కొన్ని యాప్స్ ద్వారా, ఈమెయిల్ ఐడీతో ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా మోసం చేస్తున్నాడని తెలిసింది. ఒక ఐఫోన్, ఒక వివో మొబైల్ ఫోన్, రూ. 3,05,000, ఒక కారు ఏటీఎం కార్డులను ఈ స్వాధీనం చేసుకున్న వస్తువులను పంచనామా ప్రకారం సీజ్ చేసి, పంచుల సంతకాలతో ధృవీకరించి, నిందితున్ని సాయంత్రం కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కేసును ఎస్‌ఐ కె. రాజు దర్యాప్తు చేస్తున్నారు.

## బోయపల్లి బోర్డ్ వీధిలో కుక్కలతో బెంబేలు

**తాండూర్, మర్చి 31(జనం సాక్షి) :** మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో బోయపల్లి బోర్డ్ వీధి కుక్కల సంచారంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వీధి కుక్కల తిరుగుతూ సంచారం చేస్తున్నాయి అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక వేణు నగర్ ని కనీసం పట్టించుకునే అధికారులు లేరని వాపోతున్నారు. ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రోహీర్ గ్రామాన్ని మద్యపాన రహితంగా తీర్చిదిద్దాలి

**నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు అత్యంత అవసరం : ఎస్సై మహేష్.**



**ఏటూరునాగారం, మార్చి 31(జనంసాక్షి) :** మండలంలోని రోహీర్ గ్రామపంచాయతీ లో మంగళవారం గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్ అధ్యక్షతన "మన ఊరు – మన బాధ్యత" 99 రోజుల గ్రామ ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశం లో గ్రామ ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంనికి స్థానిక ఎస్‌ఐ మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని సూచించారు. గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోహీర్ గ్రామాన్ని మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దుతూ, ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, అన్ని రంగాల్లో రోహీర్ ను ముందంజలో నిలపాలని పిలుపునిచ్చారు.

గ్రామ కమిటీ అధ్యక్షుడు అల్లంల చంటి, ఉపాధ్యక్షులు గట్టు బాలకృష్ణ, కమిటీ సభ్యులుగా సోదరి గంగరాజు, బౌతు సురేష్, దుర్గం అర్జున్, కర్ణబోయిన రాజశేఖర్, కొండగొర్ల తిరుపతి, గాదె నర్సింలు, సోదరి రామయ్య, రాసకొండ రాకేష్, కోణం స్వామి, సుంకం రమేష్, అల్లంల మహేష్, దుర్గం లక్ష్మయ్య, గడబోయిన రంజిత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## భగీరథ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**రెబ్బెన, మార్చి 31(జనంసాక్షి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులు తమకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎం ఆర్ ఐ, ఉదయ్ కిరణ్, ఎంపీడీఓ, శంకరమ్మలకు తమ సమస్యలను వివరించారు. వేతనాలు వెంటనే చెల్లించకపోతే రేపటి నుంచి నిరవధిక సమ్మెలోకి దిగుతామని కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, మిషన్ భగీరథ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కలీం, కార్యదర్శి దుర్గాజి, శ్రీనివాస్, సాయి, సంజయ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీలను సందర్శించిన ప్రత్యేక అధికారి



**కాసిపేట మార్చి 31 ( జనం సాక్షి) :** కాసిపేట మండల ప్రత్యేక అధికారి డి. భాగ్యవతి బీసీ అభివృద్ధి అధికారి ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా కాసిపేట, ముత్యంపల్లి, చిన్న ధర్మారం,గ్రామ పంచాయితీ లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏప్రిల్ 2 న నిర్వహించనున్న గ్రామ సభకు సంబందించిన విదివిధానాల గురించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షేఖ్ సప్దర్ అలీ, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

**పెద్దవంగర మర్చి 31(జనం సాక్షి) :** అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ అన్నారు మంగళవారం మండలంలోని పోచారం గ్రామ శివారులో రెండు ఇసుక ట్రాకర్లను ప్రభుత్వ అనుమతి పత్రాలు అడగగా, వారు ఏలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండడంతో ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. డ్రాక్టర్ డ్రైవర్ బానోత్ గోపాల్, యాకు లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు . ఎస్సై తెలిపారు..


## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంట విక్రయించాలి

**ఎమ్మెల్యే జీఎస్సార్**



**శాయంపేట , మార్చి 31 (జనం సాక్షి) :** మండల కేంద్రంలో లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మార్క్‌ఫెడ్ సహకారంతో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు తమ పంటలను మధ్యవర్తుల వద్ద అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని రైతులకు సూచిస్తూ,రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు సరైన ధర లభించడంతో పాటు మధ్యవర్తుల ప్రభావం తగ్గుతుందని, తద్వారా రైతుల ఆదాయం పెరిగే అవకాశముందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ , స్థానిక సర్పంచ్ చింతల ఉమ రవిపాల్ , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## కాళేశ్వరం దేవస్థానం నూతన డైరెక్టర్లకు సన్మానం



**మహదేవపూర్, మార్చి (జనంసాక్షి) :** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ చైర్మన్ .డైరెక్టర్లను నియమించింది. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నుకోబడిన దొడ్ల అశోక్ కుంభం పద్మ లను జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్ . విలాస్ రావు. వేన్నపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . కోటసమ్మయ్య మోతే సాంబయ్య . బుర్రిశివరాజ్ పర్శబోయిన లక్ష్మణ్ యాదవ్ మధు. శాలువాతో సన్మానించారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

**లక్ష్మణ చందా, మార్చి 31,(జనం సాక్షి) :** లక్ష్మణ్ చాంద మండలంలోని పలు అభివృద్ధి పనులను మండల ఎంపీడీవో రాధా రాథోడ్ మంగళవారం రోజున పరిశీలించారు. చింతల్ చందా గ్రామ పంచాయతీలలో వివో భవనము మరియు ప్రాథమిక పాఠశాల నర్సరీ లను సందర్శించి అనంతరం చామనపల్లి రామ మందిరంలోని సామూహిక మరుగుదొడ్డి నిర్మాణాన్ని పరిశీలించడం జరిగింది. నాణ్యత గల నిర్మాణాన్ని చేపట్టాలి అలాగే నర్సరీ ని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పీఆర్ ముదిరాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**వరంగల్ ప్రతినిధి, మార్చి 31(జనంసాక్షి):** ఇటీవల కాలంలో ట్రాక్టర్ ప్రమాదంలో అకాల మరణం చెందిన తాళ్ల సతీష్ ముదిరాజ్ కుటుంబానికి పీఆర్ ముదిరాజ్ సేవా సమితి 10వేల ఆర్థిక సహాయం అందజేసింది. మంగళవారం వరంగల్ జిల్లా దుగ్గొండిమండలంలోని వెంకటాపురం గ్రామంలో తాళ్ల సతీష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జట్టబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేయూత కార్యక్రమం ముదిరాజు సమాజంలో జాతి ఐక్యతకు అండగా ఉండాలని ఉద్దేశంతో ఆర్థిక సహాయం చేసినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణ, ముదిరాజ్ మహాసభ నాయకులు ఓరుగంటి తిరుపతి పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణ, ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు ఓరుగంటి తిరుపతి, మండల అధ్యక్షులు జట్టబోయిన రాజేందర్, ఓరుగంటి అశోక్, పి రాజు, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.